An article was published in the 'Andhra Prabha" 18.02.2011 written by **Sri Mudigonda Siva Prasad**, famous writer which details about the relationship between

**Sringeri Sarada Peetham's 32** nd Guru and **Sri Santananda Swamy** who is the son of Sri Kokkonda venkata Ratnam. Incidentally Smt Kamalamma garu is the daughter of Sri Kokkonda venkata ratnam pantulu garu.

# శృంగగిరి దివ్యవిభూతి



-ముదిగొండ శివప్రసాద్

సాక్షాత్తు పరమేశ్వర స్వరూపంగా భూమిపై అవతరించిన ఆదిశంకరులవారు చతురామ్నాయ పీఠములను స్థాపించారు. అందులో దక్షిణామ్నాయ పీఠము నేటి కర్నాటక రాష్ట్రంలో, శృంగగిరిలో ఉంది. ఇక్కడ నాటి ఆది శంకరుల వారినుంచి నేటి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థస్వాముల వారి వరకు ఒక అవి చ్ఛిన్న పరంపర కొనసాగుతూవస్తున్నది. ఈ పరంపరలో ముప్పది రెండవవారైన శ్రీశ్రీశ్రీ నరసింహ భారతీ స్వాముల వారు క్రీ.శ. 1817లో సన్యసించి పీఠాధిపత్యం స్వీకరించారు. వారు 1879వ సంవత్సరంలో సిద్ధి పొందారు. (శాతవాహన శకం : 1801)

శృంగేరిపీఠ పరంపరలో నరసింహ భారతీపదం పునరావృతం కావడం వల్ల వీరనరసింహ భారతి - 8 అని పిలువబడ్డారు.

బ్రహ్మశ్రీ కొక్కొండ వెంకటరత్నం పీఠాధిపతులు గారు తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధులు. (తను మధ్వాంనాఉపాసకులు - బిల్వేశ్వరీయము వంటి అసంఖ్యాక కృతులను రచించారు.) వారి కుమారులైన శాంతానందస్వాముల వారికి సంబంధించిన ఒక ఐతిహ్యాము శృంగేరి పీఠాచార్యులతో అనుసంధానమైనది బిల్వేశ్వరీయములో కనపడుతున్నది.

ఆ వివరాలు పరిశీలిద్దాం

శ్రీ కొక్కొండ వెంకటరత్నంగారు మధ్య కుటుంబంలో జన్మించి తర్వాత స్మార్త సంస్కారములు పొందారు. వీరు క్రీ.శ. 1842లో జన్మించి 1915లో సిద్ధి పొందా రు. వీరి ప్రథమ కళత్రము సుబ్బమ్మగారు. వీరికి ఇరు వురు సంతానము. వారిలో జ్యేష్ఠ పుత్రుడు శ్రీకుమార నరసింహము. తర్వాత జన్మించిన వారు [illegible] మద్దాం బగారు. శ్రీ కుమార నరసింహంగారు 1880లో జన్మించి 1950లో సిద్ధపొందారు. వీరు సన్యసించి శ్రీ శాంతానాందస్వామివారుగా ప్రసిద్ధినొందారు.

శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు సాంఖ్య యోగ రహస్యములను తెలుసుకోవలెననే కోరికతో ఉండగా ఒకనాడు అత్రి మహర్షి స్వప్న సాక్షాత్కారమిచ్చారు.

"మహాశయా! నీకు జన్మింపబోయే కుమారుని వలన నీ కోరిక నెరవేరుతుంది" అని చెప్పి అంతర్హితులైనారు. సరిగ్గా అలాగే జరిగింది. కొక్కొండ వెంకటరత్నం పంతులుగారికి శుభ ముహూర్తంలో పుత్రోదయమైంది. అది క్రీ.శ. 1880వ సంవత్సరము - ఆ బాలునికి కుమార నరసింహం అని పేరు పెట్టారు.

ఆ బాలుడు మూడు సంవత్సరముల వయస్సులో ఉండగా "నాయనా! అదుగో గౌతమ మహర్షి - దర్శించుకోండి" అన్నాడు. అలాగే గౌతమ మహర్షి వెంకటరత్నం పంతులుగారికి కూడా దర్శనమిచ్చి కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు.

వాటి సారాంశం ఇలా ఉంది.

తమిళనాడులోని తిరువలం అనే క్షేత్రములో శివుడు బిల్వేశ్వరుడుగా గానూ "కొత్తళాదానిని" పిలువబడుచున్నాడు. ఆ స్వామి వద్ద పూజారిగా ఉన్న శివద్విజుడు కంజ శిఖరములో సమాధిలో గడిపాడు. అతడే తదు పరి జన్మలో శృంగేరీ జగద్గురులైన నరసింహ భారతీ స్వామీగా (8) జన్మించారు.

ఆ జగద్గురువులు సిద్ధి పొందిన తరువాత వారి దివ్యవిభూతితో శివాంశతో కొక్కొండ వెంకటరత్నం పంతులుగారికి కుమారుడై జన్మించాడు. ఆయనయే వెంకట కుమార నరసింహం. సన్యసించిన తరువాత వీరే శాంతానంద స్వామిగా ప్రసిద్ధులైనారు.

ఈ వివరాలు బల్వేశ్వరీయ మహాకావ్యములోని షష్ఠ బింబములోని రత్నాయన సర్గములో ఉంది.

కుమార నరసింహంగారి భార్య పేరు నాగమణి. వారికి రంగయ్య, కృష్ణయ్య అనే పుత్ర సంతానము. నలుగురు పుత్రికలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇందులో కృష్ణయ్య అనే పిల్లవాడు ఆడుకుంటూ వెళ్లి బావిలో పడి మరణించాడు. ఆ క్షణమే కుమార నరసింహం గారు సన్యసించినట్లు తెలుస్తున్నది.

తూర్పు గోదావరి జిల్లా తోటపల్లి కొండల వద్ద ఉన్న శ్రీఓంకార స్వాములవారి శాంతానందాశ్రమములో వారికి పరమహంస దీక్ష లభించినట్లు గ్రహింపవచ్చును. ఆ తర్వాత కుమార నరసింహంగారు శాంతానంద స్వామి నామంతో అవధూతగా జీవించి 1950 విరోధినామ సంవత్సర పుష్యబహుళ త్రయోదశి సోమవారం ఉత్తరాయణ పుణ్యకాలంలో అనాయాసంలో దేహ విముక్తిని పొందినట్లు శాంతానంద స్వాముల వారి చరిత్ర పరిశోధనలో ఆధారాలు లభించాయి ఈ ఆధారములలో శృంగేరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ నరసింహ భారతీ స్వాముల వారు (8) క్రీ.శ. 1879లో సిద్ధిపొందగా, వారి దివ్యాంశతో వెంటనే 1880లో శాంతానందస్వాములవారు జన్మించినట్లు తెలుస్తున్నది.

శృంగేరి జగద్గురువులు సిద్ధి పొందిన సంవత్సరం 1879 అంటే వెంకటరత్నంగారి ధర్మపత్ని సుబ్బమ్మ గారి గర్భంలో దివ్యాంశ ప్రవేశించిన సంవత్సరం కూడా అదే! ఆ తర్వాత నవ మాసములను 1880లో కుమార సింహం అనే పూర్వనామం కలిగిన శ్రీ శాంతానంద స్వాములు జన్మించినట్లు ఆధారాలు లభించాయి.

కలలోనొక్క శివ ద్విజుండు తనకున్
గాన్పించి ప్రేమంబునన్
లలితా కారములైన శ్రీ నృహరి
సాల గ్రామముల్ రెండిడన్
పొల్లు పొందన్ గని వారుతల్వె మిత్రులకు
నాపుల్ వారు పుత్రద్వయుం
బలరుననీకు నృసింహ యుగ్మముని
రాహో! యుట్లె మయ్యెంగదా!"

(బిల్వేశరీయము షష్ఠ బింబము)